www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 సంచిక: 130 హైదరాబాద్ బుధవారం 03-09-2025 పేజీలు: 05 ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

## ఉద్యోగ సంఘాల జేఏసీతో భట్టి, శ్రీధర్‌బాబు చర్చలు..



**హైదరాబాద్ జూలై 25 (సిద్దిపేట పవర్):**

సచివాలయంలో ఉద్యోగ సంఘాల జేఏసీతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు చర్చించారు. ఈనెల 8న విధివిధానాలు ఖరారు చేసి, త్వరలో హెల్త్ కార్డులు మంజూరు చేస్తామని కేబినెట్ సబ్ కమిటీ హామీ ఇచ్చింది. టీచర్ల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామని మంత్రి వర్గ ఉప సంఘం తెలిపింది. పెండింగ్ బిల్లుల విడుదల, నర్సింగ్ డైరెక్టరేట్ ఏర్పాటుకు హామీ లభించింది. విజిలెన్స్, ఏసీబీ కేసులతో రెండేళ్లకు పైగా సస్పెన్షన్‌లో ఉన్న ఉద్యోగులకు పోస్టింగ్‌లు ఇచ్చేందుకు కేబినెట్ సబ్ కమిటీ అంగీకారం తెలిపింది. ఈ నేపథ్యంలో ఈనెల 8 నుంచి 19 వరకు చేపట్టనున్న జిల్లా బస్సు యాత్ర, 12న ఛలో హైదరాబాద్ వాయిదా వేస్తున్నట్టు ఉద్యోగ సంఘాల ఐకాస తెలిపింది.

# వైఎస్సార్ స్ఫూర్తితోనే మా పాలన..

- ఆయన ఆశయాలను కొనసాగిస్తాం
- అధికారంలో ఉన్నప్పుడు చాలామంది మిత్రులు వస్తారు
- అధికారం మాయమైనప్పుడు మిత్రులు మాయమైపోతూ ఉంటారు
- కానీ కేవీపీ.. చదువుకునే రోజుల నుంచి వైఎస్ మరణం వరకు తోడుగా ఉన్నారు
- వైఎస్ ఆలోచనలు కేవీపీ కొనసాగిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి



2



బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ

## కవిత బహిష్కరణ!

- కేసీఆర్ సంచలన నిర్ణయం
- బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్సీ కవిత బహిష్కరణ
- కవితపై గుర్రుగా ఉన్న గులాబీ బాస్

2

మొన్న కాళేశ్వరం కూలింది,

## నిన్న బీఆర్ఎస్ కూలింది

- 22 నెలల ఆలస్యం ఎందుకు?.. సీఎం రేవంత్‌పై లక్ష్మణ్ ప్రశ్నలు
- కాగ్, విజిలెన్స్ నివేదికల్లో స్పష్టమైన అవినీతి వివరాలు
- హరీష్, సంతోష్ అవినీతి అనకొండలు.. కవిత ఆరోపణలు
- అమరుల త్యాగాలను కేసీఆర్ కుటుంబం క్యాష్ చేసుకుంది :బీజేపీ విమర్శలు

2



## తెలంగాణ తండ్లాటను ఆకళింపు చేసుకోలే..

- పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఏకపక్షం!
- రికార్డులను, లేఖలనూ పూర్తిగా పరిశీలించలే
- విజిలెన్స్, ఎన్డీఎస్ఏ రిపోర్టులనే చూడలే
- అధికారులు చెప్పింది.. తనకు అర్థమైందే సత్యంగా పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టు

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సమర్పించిన నివేదిక పూర్తిగా ఏకపక్షమని తెలిపోయింది. అసెంబ్లీలో చర్చ సందర్భంగా సభ్యులు వెల్లడించిన అనేక విషయాలు రిపోర్టులోని డొల్లతనాన్ని బయటపెట్టాయి.



**సిద్దిపేట పవర్, తెలంగాణ బ్యూరో:**

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సమర్పించిన నివేదిక పూర్తిగా ఏకపక్షమని తేలిపోయింది. అసెంబ్లీలో చర్చ సందర్భంగా సభ్యులు వెల్లడించిన అనేక విషయాలు రిపోర్టులోని డొల్లతనాన్ని బయటపెట్టాయి. విచారణ సందర్భంగా అధికారులు, రాజకీయ ప్రముఖులు, నీటిరంగనిపుణులు స్వచ్ఛందంగా హాజరై వెల్లడించిన అభిప్రాయాలను కమిషన్ ఏమాత్రం పరిగణలోకి తీసుకోలేదని అర్థమవుతున్నది. కేంద్ర ఏజెన్సీలు సమర్పించిన నివేదికలను పరిశీలించలేదని కమిషనే స్వయంగా వెల్లడించడం గమనార్హం. కేవలం ప్రభుత్వం అందించిన అరకొర సమాచారంలోని విషయాలనే కావాల్సిన రీతిలో అన్వయించుకున్నది తప్ప తెలంగాణ ప్రాంత నేపథ్యాన్ని, నీటికోసం చేసిన పోరాటాన్ని ఏమాత్రం ఆకళింపు చేసుకోలేదని నివేదికనే చెప్తున్నది. సూటిగా చెప్పాలంటే ప్రభుత్వం ఏవైతే ఆరోపణలు చేసిందో, అందుకు అనుగుణంగానే రిపోర్టు ఉన్నదని నీటిరంగ నిపుణులు చెప్తున్నారు. విచారణ ప్రక్రియ సైతం 1952 కమిషన్ యాక్ట్‌కు విరుద్ధంగా కొనసాగిందని, ఆరోపణలు మోపిందే

మిగతా 2వ పేజీలో..



## వరంగల్‌లో కీటెక్స్ ఉత్పత్తి ప్రారంభం..

## మాజీ మంత్రి కేటీఆర్ హర్షం

**సిద్దిపేట పవర్, తెలంగాణ బ్యూరో:** ప్రముఖ వస్త్ర తయారీ సంస్థ కీటెక్స్ (Kitex) వరంగల్‌లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులోని కొత్త యూనిట్‌లో వాణిజ్య ఉత్పత్తిని అధికారికంగా ప్రారంభించింది. ఈ కీలక పరిణామంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఇది తెలంగాణ పారిశ్రామిక ప్రగతిలో ఒక చారిత్రాత్మక ఘట్టమన్నారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా తన సంతోషాన్ని కేటీఆర్ పంచుకున్నారు. ఈ వార్త తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని తెలిపారు. ప్రపంచమంతా కరోనా మహమ్మారితో పోరాడుతున్న క్లిష్ట సమయంలో కీటెక్స్ అధినేత సాబు జాకబ్‌తో జరిపిన వాట్సాప్ చర్చలు తనకు ఇంకా గుర్తున్నాయన్నారు. కేరళ నుంచి కీటెక్స్‌ను తెలంగాణకు రప్పించడానికి చేసిన ప్రయత్నం అంతా ఇంకా తన కళ్ల ముందే కనిపిస్తుందన్నారు. కీటెక్స్‌తో వందలాది తెలంగాణ

మిగతా 2వ పేజీలో..

## మామ, అల్లుడు వాటా ఎంత? సీబీఐ విచారణలో తేలుతుంది!



- కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిలో మామ, అల్లుడు వాటా ఎంత?
- అవినీతికి కూడా కేసీఆర్ బాధ్యత వహించాల్సిందే
- కేసీఆర్ ఆజ్ఞ లేనిదే కుటుంబంలో చీమ కూడా కదలని పరిస్థితి
- బీఆర్ఎస్, బీజేపీ నేతల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి

2




2

జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఓటర్ల ముసాయిదా జాబితా విడుదల

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సన్నాహకాలు ప్రారంభం
- ఎన్నికల సంఘం విడుదల చేసిన ఓటర్ల ముసాయిదా జాబితా
- ఓటర్ల వివరాలు, పోలింగ్ స్టేషన్ల సమాచారం
- సెప్టెంబర్ 30న తుది ఓటర్ల జాబితా విడుదల



## బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ కవిత బహిష్కరణ!

- కేసీఆర్ సంచలన నిర్ణయం
- బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్సీ కవిత బహిష్కరణ
- కవితపై గుర్రుగా ఉన్న గులాబీ బాస్

**సిద్దిపేట పవర్, హైదరాబాద్:**

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. సొంత కూతురు పైనే క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ కవితను బహిష్కరించారు. ఈ మేరకు బీఆర్ఎస్ అధిష్టానం మరి కాసేపట్లో అధికారికంగా నోట్ విడుదల చేయనుంది. కవిత గత కొంతకాలంగా సొంత పార్టీ నేతలపై విమర్శలు చేయడమే ఈ వేటుకు కారణమైంది. సొంత పార్టీ నేతలనే టార్గెట్ చేసిన కవితపై ప్రస్తుతం గులాబీ బాస్ గుర్రుగా ఉన్నారు.

గత కొంతకాలంగా బీఆర్ఎస్, ఆ పార్టీ నేతకు వ్యతిరేకంగా ఎమ్మెల్సీ కవిత విమర్శలు చేస్తున్నారు. బీజేపీలో బీఆర్ఎస్ కలవబోతుందని షాకింగ్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభ తర్వాత కవిత మొదట తండ్రికి లేఖ రాశారు. పార్టీ నేతలను ఉద్దేశించి.. కేసీఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. సీనియర్ నేత జగదీష్ రెడ్డిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తాజాగా అమెరికా పర్యటన ముగించుకుని వచ్చిన కవిత.. సీనియర్ నేతలు హరీష్ రావు, సంతోష్ రావులపై సంచలన ఆరోపణలు చేశారు. కొంతకాలంగా బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా విమర్శలు చేస్తున్న కవితపై అధిష్టానం చర్యలు తీసుకుంది.

**కవిత ఎపిసోడ్‌లో కీలక అంశాలు:**

- ఏప్రిల్ 27న బీఆర్ఎస్ రజతోత్సవ సభ తర్వాత మొదట తండ్రికి లేఖ రాసిన కవిత
- మే 22న కవిత అమెరికా పర్యటనలో ఉండగా బయటకు వచ్చిన లేఖ
- మే 23న అమెరికా నుంచి వచ్చిన కవిత, అదే రోజు పార్టీ నేతలను ఉద్దేశించి కేసీఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయని సంచలన వ్యాఖ్యలు
- మే 25న చిట్ చాట్‌లో కేటీఆర్, హరీష్ రావుపై పరోక్షంగా విమర్శలు
- ఆగస్టు 3న పార్టీ సీనియర్ నేత జగదీష్ రెడ్డిపై తీవ్ర వ్యాఖ్యలు, జగదీష్ రెడ్డి వైపే ఉన్న పార్టీ అధిష్టానం
- సెప్టెంబర్ 1 అమెరికా పర్యటన ముగించుకుని వచ్చిన కవిత, అదే రోజు పార్టీ సీనియర్ నేతలు హరీష్ రావు, సంతోష్ రావుపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన కవిత
- సెప్టెంబర్ 2న బీఆర్ఎస్ సంచలన నిర్ణయం, పార్టీ నుంచి కవిత బహిష్కరణ



## మొన్న కాళేశ్వరం కూలింది, నిన్న బీఆర్ఎస్ కూలింది

- 22 నెలల ఆలస్యం ఎందుకు?.. సీఎం రేవంత్‌పై లక్ష్మణ్ ప్రశ్నలు
- కాగ్, విజిలెన్స్ నివేదికల్లో స్పష్టమైన అవినీతి వివరాలు
- హరీష్, సంతోష్ అవినీతి ఆనకొండలు.. కవిత ఆరోపణలు
- అమరుల త్యాగాలను కేసీఆర్ కుటుంబం క్యాష్ చేసుకుంది :బీజేపీ విమర్శలు

**సిద్దిపేట పవర్, హైదరాబాద్:**

బీజేపీ ఎంపీ లక్ష్మణ్ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి మద్దతు తెలుపుతూ కాళేశ్వరం అవినీతి కేసులో సీబీఐ దర్యాప్తు జరగాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మొన్న కాళేశ్వరం కూలింది, నిన్న బిఆర్ఎస్ కూలింది. కాళేశ్వరం మూడు పిల్లర్లు కూలిపోతే, బిఆర్ఎస్ మూడు ముక్కలైంది" అని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వం సీబీఐ దర్యాప్తు కోరుతూ కేంద్రానికి లేఖ రాసిన విషయాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. అయితే, ఈ నిర్ణయం తీసుకోవడానికి సీఎం రేవంత్ రెడ్డి 22 నెలలు ఎందుకు ఆలస్యం చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఆధారాలు ఉన్నాయని చెప్పిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు ఆ ఆధారాలను సీబీఐకి సమర్పించి దర్యాప్తుకు సహకరించాలని లక్ష్మణ్ సూచించారు. సీబీఐ విచారణలో ఎవరైనా ఉన్నా శిక్షించాల్సిందేనని స్పష్టం చేశారు. "కాగ్ నివేదిక, విజిలెన్స్ రిపోర్టులు అన్నీ అవినీతి స్పష్టంగా చూపిస్తున్నాయి. అయితే ఘోష్ కమిటీ రాజకీయ, అధికారుల, కాంట్రాక్టర్ల పాత్రను తేల్చలేకపోయింది. కవితే స్వయంగా హరీష్‌రావు, సంతోష్ అవినీతికి పాల్పడ్డారని చెప్పింది. వారిని 'ఆనకొండలు'గా సంబోధించింది. అలా అయితే కేసీఆర్ కూడా అవినీతిలో భాగస్వామే కాదా?" అని ప్రశ్నించారు. "రాష్ట్రం కోసం వేలాది మంది యువత, ఉద్యోగులు, ప్రజలు పోరాటం చేశారు. అమరుల త్యాగాలను కేసీఆర్ కుటుంబం క్యాష్ చేసుకుంది. తెలంగాణ ఆస్తులను బిఆర్ఎస్ కొల్లగొట్టింది. అవినీతి పరులకు బీజేపీలో స్థానం లేదు. కఠినంగా శిక్షించాలి" అని లక్ష్మణ్ అన్నారు.

## జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఓటర్ల ముసాయిదా జాబితా విడుదల

**సిద్దిపేట పవర్, హైదరాబాద్:**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఉప ఎన్నికల సన్నాహకాలు మొదలయ్యాయి. ఇటీవల ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మరణంతో ఆ నియోజకవర్గానికి ఉప ఎన్నికలు తప్పనిసరి అయ్యాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఓటర్ల ముసాయిదా జాబితాను విడుదల చేసింది. మొత్తం 3,92,669 మంది ఓటర్లు ఈ జాబితాలో ఉన్నారని అధికారులు వెల్లడించారు. ఇందులో పురుష ఓటర్లు 2,04,288 మంది, మహిళా ఓటర్లు 1,88,356 మంది కాగా, మూడవ లింగానికి చెందిన వారు 25 మంది ఉన్నారు. ఈ నియోజకవర్గంలో 139 లొకేషన్లలో 407 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు సమాచారం. ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు, మార్పులు, చేర్పులు, కొత్త ఓటర్ల నమోదు కోసం సెప్టెంబర్ 17 వరకు అవకాశం కల్పించారు. సెప్టెంబర్ 25లోపు ఫిర్యాదులు, అర్జీల పరిష్కారం పూర్తిచేయనున్నారు. అనంతరం సెప్టెంబర్ 30, 2025న తుది ఓటర్ల జాబితాను విడుదల చేయనున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల దృష్ట్యా ఈ ఓటర్ల జాబితా అత్యంత కీలకంగా భావిస్తున్నారు.

# వైఎస్సార్ స్ఫూర్తితోనే మా పాలన..

- ఆయన ఆశయాలను కొనసాగిస్తాం
- అధికారంలో ఉన్నప్పుడు చాలామంది మిత్రులు వస్తారు
- అధికారం మాయమైనప్పుడు మిత్రులు మాయమైపోతూ ఉంటారు
- కానీ కేవీపీ.. చదువుకునే రోజుల నుంచి వైఎస్ మరణం వరకు తోడుగా ఉన్నారు
- వైఎస్ ఆలోచనలు కేవీపీ కొనసాగిస్తున్నారు. -సీఎం రేవంత్ రెడ్డి

**సిద్దిపేట పవర్, హైదరాబాద్:**



దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి స్మారక అవార్డుల ప్రదానోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైఎస్సార్‌తో తనకున్న అనుబంధాన్ని, ఆయన పాలన స్ఫూర్తిని గుర్తుచేసుకున్నారు. స్నేహానికి, పాలనకు వైఎస్సార్ ఒక నిలువుటద్దమని, ఆయన ఆశయాలను తమ ప్రభుత్వం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

అధికారంలో ఉన్నప్పుడు చాలా మంది మిత్రులుగా మన చుట్టూ చేరతారు. కానీ అధికారం పోగానే ఆ మిత్రులు కూడా మాయమైపోతారు. అయితే, వైఎస్సార్‌కేవీపీల స్నేహం అలాంటిది కాదు. విద్యార్థి దశ నుంచి వైఎస్సార్ మరణం వరకు కేవీపీ ఆయనకు తోడుగా నిలిచారు. ఇప్పటికీ వైఎస్సార్ ఆలోచనలనే కేవీపీ కొనసాగిస్తున్నారు," అని కొనియాడారు సీఎం రేవంత్ రెడ్డి. "నేను సీఎం అయ్యాక వారానికి ఒకరిద్దరు నన్ను కలిసి, 'అన్నా, నేను మీకు కేవీపీలా పనిచేస్తా, అన్నీ నేనే చూసుకుంటా' అని చెబుతుంటారు. నేను వారికి ఒకటే చెప్పాను.. ఈ తరానికి వైఎస్ ఒక్కరే ఉంటారు.. కేవీపీ కూడా ఒక్కరే ఉంటారు. ఎవరూ కేవీపీ కాలేరు. అందుకు సర్వం వదులుకోవడానికి సిద్ధంగా ఉండాలి. వైఎస్సార్ సైతం తనపై వచ్చిన తప్పిదాలను తన ఖాతాలో వేసుకొని, జరిగిన మేలును కేవీపీ ఖాతాలో వేసే గొప్ప మనసున్న వ్యక్తి," అని రేవంత్ రెడ్డి ఉద్వేగంగా ప్రసంగించారు.

వైఎస్సార్ రైతుల గుండెల్లో చెరగని ముద్ర వేశారని, ముఖ్యమంత్రులు మారినా ఆయన ప్రవేశపెట్టిన పథకాలను మార్చే సాహసం కూడా చేయలేని విధంగా వాటిని తీర్చిదిద్దారని సీఎం అన్నారు. "వైఎస్సార్ స్ఫూర్తితోనే మేము రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిధిని రూ.10 లక్షలకు పెంచాం. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కూడా కొనసాగిస్తున్నాం. రాష్ట్రంలో మూడు కోట్ల పది లక్షల మందికి సన్న బియ్యం అందిస్తున్నామంటే, ఆ స్ఫూర్తి కూడా వైఎస్సార్‌దే," అని స్పష్టం చేశారు.

గత ప్రభుత్వాన్ని విమర్శిస్తూ, "ఆనాడు 'వరి వేసుకుంటే ఉరి' అన్నారు. కానీ మేము 'వరి వేసుకోండి, మేమే కొంటాం' అని చెప్పి బోనస్ కూడా ఇస్తున్నాం," అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు అవసరమైనంత యూరియాను కేటాయించలేదని ఆరోపించిన రేవంత్ రెడ్డి, దీనికి ప్రత్యామ్నాయంగా సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. "రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ ఎరువులను ప్రోత్సహించాలి. దీనిపై మంత్రులు శ్రీధర్ బాబు, భట్టి విక్రమార్క దృష్టి సారించి, ప్రభుత్వ పరంగా ఒక ప్రణాళిక సిద్ధం చేయాలి," అని ఆదేశించారు.

నీటిపారుదల ప్రాజెక్టుల గురించి మాట్లాడుతూ, "నేను ఇప్పుడు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల గురించి మాట్లాడను. కానీ వైఎస్సార్ కలలుగన్న తుమ్మిడిహట్టి ప్రాజెక్టును ఆయన ఆలోచన ప్రకారమే నిర్మించి తీరుతాం. దాన్ని గత పాలకులు మార్చారు, మేము దాన్ని సరిదిద్దుతాం," అని హామీ ఇచ్చారు. "నల్గొండ ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించే ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు ఎక్కడికక్కడే ఆగిపోయాయి. దాన్ని పూర్తి చేసే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుంది," అని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు.

## మామ, అల్లుడు వాటా ఎంత?.. సీబీఐ విచారణలో తేలుతుంది!

- కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిలో మామ, అల్లుడు వాటా ఎంత?
- అవినీతికి కూడా కేసీఆర్ బాధ్యత వహించాల్సిందే
- కేసీఆర్ ఆజ్ఞ లేనిదే కుటుంబంలో చీమ కూడా కదలని పరిస్థితి
- బీఆర్ఎస్, బీజేపీ నేతల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి

**సిద్దిపేట పవర్, తెలంగాణ బ్యూరో:**



కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిలో మామ కేసీఆర్ వాటా ఎంత?, అల్లుడు హరీశ్ రావు వాటా ఎంత?, ఇతరుల వాటా ఎంత? అనేది సీబీఐ విచారణలో తేలుతుందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కాళేశ్వరంలో కర్త, కర్మ, క్రియ అని తానే అని చెప్పుకున్న కేసీఆర్.. అవినీతికి కూడా బాధ్యత వహించాల్సిందే అని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ కవిత మాటలతో కాళేశ్వరంలో అవినీతి జరిగిందని స్పష్టంగా తేలిపోయిందన్నారు. కేసీఆర్ కుటుంబం దొంగల ముఠా అని.. వాటాల పంపకాల తేడాతోనే గులాబీ బాస్ కుటుంబంలో అంతర్గత కుమ్ములాట మొదలయిందన్నారు. కేసీఆర్ ఆజ్ఞలేనిదే కుటుంబంలో చీమ కూడా కదలని పరిస్థితి అని మహేశ్ కుమార్ గౌడ్ ఎద్దేవా చేశారు. గాంధీభవన్‌లో మహేశ్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు.

'కల్వకుంట్ల కవిత పాత్రతో కేసీఆర్ కుటుంబం కొత్త నాటకానికి తెరదేశారు. కేసీఆర్ కుటుంబం దొంగల ముఠా. వాటాల పంపకాల తేడాతోనే ఆ కుటుంబంలో అంతర్గత కుమ్ములాట మొదలైంది. కవిత రూపంలో కేసీఆర్‌ను రక్షించే ప్రయత్నం చేస్తున్నారు. కవిత చిలక పలుకులు పలుకుతున్నారు. కేసీఆర్ ఆజ్ఞ లేనిదే ఆ కుటుంబంలో చీమ కూడా కదలని పరిస్థితి. కవిత చెప్పిన మాటలు నిజమైతే.. ఆరోజు హరీశ్ రావుపై చర్యలు ఎందుకు తీసుకోలేదు. కాళేశ్వరం అవినీతి మీద పీసీ ఘోష్ గారు పరిపూర్ణంగా విచారణ జరిపి వాస్తవాలను వెలికితీశారు. సమగ్ర విచారణ జరిపి కేసీఆర్, హరీష్ రావులను దోషులుగా తేల్చారు. పీసీ ఘోష్ నివేదిక ఆధారంగా అసెంబ్లీలో చర్చ అనంతరం సీబీఐకి అప్ప జెప్పడం జరిగింది. కాళేశ్వరం కేసీఆర్ కుటుంబానికి ఏటీఎం మారిందని బీజేపీ నేతలు అనేక సార్లు మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పాదర్శకత్వంగా పనిచేస్తుంటే.. బీఆర్ఎస్, బీజేపీ నేతల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. పదేళ్ల బీఆర్ఎస్ పాపలను వెలుగుతీస్తూ ప్రక్షాళన చేస్తుంటే బీజేపీ ఆ పార్టీ తరపున వకాల్తా పుచ్చుకుంటోంది' అని మహేశ్ కుమార్ గౌడ్ మండిపడ్డారు.

'కాళేశ్వరంలో కర్త, కర్మ, క్రియ అని తానే అని చెప్పుకున్న కేసీఆర్.. అవినీతికి కూడా బాధ్యత వహించాల్సిందే. ఎమ్మెల్సీ కవిత మాటలతో కాళేశ్వరంలో అవినీతి జరిగిందని తేలిపోయింది. కాళేశ్వరం అవినీతిలో మామ కేసీఆర్ వాటా ఎంత?, అల్లుడు హరీశ్ రావు వాటా ఎంత?, ఇతరుల వాటా ఎంత? అనేది సీబీఐ విచారణలో తేలుతుంది. బీఆర్ఎస్ మొదటి దఫా ప్రభుత్వంలో ఇరిగేషన్ మంత్రిగా హరీశ్ రావు తప్పు చేస్తే.. కేసీఆర్ బాధ్యతాయుతంగా ఎందుకు చర్యలు తీసుకోలేదు. అప్పుడే కవిత ఎందుకు మాట్లాడలేదు?. కేసీఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయని కవిత అన్నారు, ఆ దెయ్యాలు ఎవరో ఆమె చెప్పాలి. మొన్నటి వరకు కేటీఆర్ మీద ఆరోపణలు చేసిన కవిత అస్త్రాన్ని హరీష్‌రావుపై మరల్చడం వెనక ఆంతర్యం? ఏంటి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఇప్పుడు రండి.. కాళేశ్వరం బంతి సీబీఐ కోర్టులోకి వచ్చింది, నిజాలు నిగ్గు తేలాల్సిన అవసరం ఉంది. చెట్లు అమ్ముకునే శాఖ ఇస్తే వందల కోట్లు దోచుకున్న పరిస్థితి. భూముల అమ్మకాల పేరిట, అప్పనంగా ప్రభుత్వ భూములను లాక్కున్నారు. బీఆర్ఎస్ హయంలో అన్ని రకాలుగా ఖజానాను కొల్లగొట్టిన ఘనత కేసీఆర్ కుటుంబందే. కాళేశ్వరంలో నాణ్యత లోపం, ఇరిగేషన్ అధికారులు మాటలు లెక్కచేయకుండా అన్ని తానై కేసీఆర్ వ్యవహరించారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందని నిర్ధారించిన జస్టిస్ ఘోష్ కమిటీ.. కేసీఆర్, హరీశ్ రావుతో సహా పలువురిని తప్పుపట్టింది. ఇప్పుడు సీబీఐ విచారణ చేపట్టి వారిపై చర్యలు తీసుకోవాలి' అని డిమాండ్ చేశారు. 'ఒకవేళ వేగవంతంగా విచారణ చేయకుండా సాగదీస్తే.. ఇప్పటికే పలుమార్లు అవగాహన కుదుర్చుకున్న బీజేపీ, బీఆర్ఎస్ మరోసారి కూడబలుకున్నాయని నిరూపితమవుతుంది. తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం హరీశ్‌రావు చేశారు. కాళేశ్వరం అవినీతిలో హరీశ్ రావుతో పాటు కేటీఆర్, కవిత, అప్పటి కొంతమంది ఎమ్మెల్యేల పాత్ర ఉంది. కాంగ్రెస్ పార్టీకి చిత్త శుద్ధి ఉంది కాబట్టే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకి సంబంధించి బిల్లులను తీసుకొచ్చాం. బీజేపీ ముస్లింలను బూచీగా చూపి బీసీల నోటి కాడ ముద్ద లాగేస్తోంది. భావోద్వేగాలను రెచ్చగొట్టే బీజేపీ చివరికి బీసీ బిల్లును కూడా ముస్లింలకు రిజర్వేషన్లు వద్దంటూ బిల్లును అడ్డుకోవాలని చూస్తోంది. బీసీ రిజర్వేషన్ల కోసం అఖిల పక్షంతో కలిసి గవర్నర్ దగ్గరకి వెళితే బీజేపీ ఎమ్మెల్యేలు మొఖం చాటేశారు. తెలంగాణ ప్రజలు ఆలోచించాలి.. బీసీ రిజర్వేషన్ల ఎవరు అడ్డు పడుతున్నారని. బీజేపీ నేతలకు బీసీ నాయకులు అని చెప్పుకునే అర్హత లేదు. కాంగ్రెస్ వెంటపడడానికి తహతహలాడుతున్నారు. రేవంత్ రెడ్డికి ఎవరిని వెనకోసుకొచ్చే పని లేదు. కొన్ని సందర్భాల్లో సీబీఐపై ఆరోపణలు చేసిన మాట వాస్తవం. కానీ కాళేశ్వరం దొంగలకు శిక్ష వేసే అవకాశం వచ్చింది. బీజేపీ నేతలు చిత్త శుద్ధి చాటుకోవాలి' అని మహేశ్ కుమార్ గౌడ్ కోరారు.

## వరంగల్‌లో కీటెక్స్ ఉత్పత్తి ప్రారంభం.. మాజీ మంత్రి కేటీఆర్ హర్షం

మొదటిపేజీ తరువాయి

యువతకు ఉద్యోగాలు లభిస్తాయన్న తన నమ్మకం వృథా కాలేదన్నారు. వాణిజ్య ఉత్పత్తి ప్రారంభించడంపై కీటెక్స్ యాజమాన్యానికి, ఉద్యోగులకు కేటీఆర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని మైలురాళ్లను అందుకోవాలని ఆకాంక్షించారు.

కేసీఆర్ దార్శనికతకు దేశంలోనే అతిపెద్ద టెక్స్‌టైల్ పార్క్ అయిన కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ నిలువుటద్దం అని కేటీఆర్ అన్నారు. తమ బీఆర్ఎస్ ప్రభుత్వ పారిశ్రామిక విధానాలు, కేసీఆర్ నాయకత్వం, అవినీతిరహిత పాలనతోనే కీటెక్స్ వంటి ప్రతిష్టాత్మక సంస్థ తెలంగాణకు తరలివచ్చిందని, రాబోయే రోజుల్లో తెలంగాణ ఆర్థిక ప్రగతిలో కీటెక్స్ కీలక పాత్ర పోషిస్తుందన్న ఆశాభావాన్ని కేటీఆర్ వ్యక్తం చేశారు.

**కీటెక్స్ వరంగల్ యూనిట్ వివరాలు**

ప్రపంచంలోని అతిపెద్ద పిల్లల వస్త్రాల తయారీ సంస్థలలో కేరళకు చెందిన కీటెక్స్ గార్మెంట్స్ ఒకటి.

వరంగల్‌లో కొత్తగా ప్రారంభమైన ఈ యూనిట్ తో రోజుకు 1.1 మిలియన్ (11 లక్షల) పిల్లల రెడీమేడ్ వస్త్రాలను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

ప్రస్తుతం అమెరికా మార్కెట్‌పై ఎక్కువగా ఆధారపడిన కీటెక్స్ ఈ వరంగల్ యూనిట్ తో త్వరలోనే యూకే, రష్యా వంటి కొత్త మార్కెట్లలోకి ప్రవేశించి తన వ్యాపారాన్ని విస్తరించాలని భావిస్తుంది.

ఇప్పటికే కంపెనీ హైదరాబాద్ సమీపంలోని సీతారాంపూర్‌లో తన రెండవ భారీ యూనిట్‌కు శంకుస్థాపన చేసింది. దీని ఉత్పత్తి సామర్థ్యం కూడా దాదాపు వరంగల్ యూనిట్‌కు సమానంగా ఉండనుంది.

# తెలంగాణ తండ్లాటను ఆకళింపు చేసుకోలే..

మొదటిపేజీ తరువాయి



తప్ప, ఎక్కడా వాటిపై వాదనలను వినిపించుకునే అవకాశాన్ని ఎవరికీ ఇవ్వలేదు. శాసనసభ వేదికగా సభ్యులు ప్రస్తావించిన, లేవనెత్తిన అంశా లు ప్రాజెక్టును కమిషన్ ఏమేరకు అధ్యయనం చేసిందన్న డొల్లతనాన్ని బహిర్గతం చేసింది.

**శాసనసభ్యులు లేవనెత్తిన అంశాలు**

రాజకీయ ఆయుధంగా ఘోష్ కమిషన్‌ను కాంగ్రెస్ పార్టీ వాడుకుంటున్నది. ఏ విచారణ కమిషనైనా విచారణ సందర్భంలో 1952 చట్టాన్ని మీర కూడదు. చట్ట పరిధిలో నిష్పాక్షికంగా విచారణ జరపాలి. పీసీ ఘోష్ కమిషన్ ఆ మార్గదర్శకాలను పాటించలేదు. 8(బీ) కింద నోటీసులు ఇవ్వలేదు. ఆ సెక్షన్ కింద నోటీసులివ్వకుండానే విచారణ చేసి, రిపోర్టు ఇస్తే అది చెల్లదు. ఈ విషయాన్ని సుప్రీంకోర్టే తేల్చిచెప్పింది.

జస్టిస్ ఘోష్ రిపోర్టులో కాంట్రాక్టర్ల పేర్లు ఎందుకు లేవు? వారికి డ్యామ్ డ్యామేజీలో బాధ్యత లేదా? సీఎస్ రామకృష్ణారావు వంటి ప్రధాన అధికారులను ఎందుకు వదిలేశారు. అప్రూవర్‌గా మారారా? అలా అయితే మంచివాడా? నవయుగ, ఎల్అండ్‌టీ, ఆఫ్కాన్స్ కంపెనీలు ప్రాజెక్టులో పాల్గొంటే ఒక్క ఎల్అండ్‌టీ పేరు మాత్రమే నివేదికలో ఎందుకు వచ్చింది? మిగతా కాంట్రాక్టర్ల పేర్లు ఎందుకు తీసుకురాలేదు. వైఎస్ హయాంలో, ఇప్పుడు కూడా వారే కాంట్రాక్టర్లుగా ఉన్నారు. కాంట్రాక్టర్ల మీద కమిషన్ ఎందుకు మాట్లాడలేదు. ఎందుకు రక్షిస్తున్నది? కాంట్రాక్టర్లపై చర్యకు ఒక్క రికమండేషన్ కూడా నివేదికలో లేదు. ఇదేం కమిషన్? ఇదేం నివేదిక? వారు పార్టీలకు నిధులు ఇస్తారు కాబట్టి వారి పేరు లేదా?

క్యాబినెట్ ఆమోదం పొందక ముందే రిపోర్టు మీడియాకు ఎలా లీకైంది. ఎమ్మెల్యేలకు తెలియని సమాచారం మీడియాకు ఎలా తెలుస్తుంది? ఎవరు లీక్ చేశారు? ఇది సభను అవమానించడమే.

రూ. 6.78 కోట్లు రికవరి చేయాలని కమిషన్ వెల్లడించింది. కమిషన్ ఏర్పాటుకు 4 కోట్లు వరకు ఖర్చు చేశారు? అంత చేసి రికవరీ ఆ మేరకే ఆదేశించడానికి కమిషన్ ఎందుకు? మేడిగడ్డ బరాజ్ నిర్మాణానికి రూ. 4 వేల కోట్లు అయింది. ఇప్పుడు రిపేరు చేస్తే రూ. 350 కోట్ల వరకు అవుతాయి. అదీ సంస్థనే భరిస్తానంటుంది. మరేందుకు ప్రభుత్వం మరమ్మతు చేయించడం లేదు. కమిషన్ రిపోర్టుపై హడావుడిగా ఆదివారం చర్చ ఎందుకు పెట్టింది.

కాళేశ్వరం ప్రాజెక్టు ఎంతమాత్రం వైట్ ఎలిఫెంట్ కాదు. ప్రాజెక్టు ద్వారా 18 లక్షల ఎకరాలకుపైగా ఆయకట్టు స్థిరీకరించారు. ఈ విషయం అసెంబ్లీకి సమర్పించిన బుక్‌లోనే ఉన్నది. కానీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాత్రం ఒక ఎకరానికి కూడా నీళ్లు రాలేదని అంటున్నారు. కమిషన్ సైతం ఆదేవిధంగా రిపోర్టు ఇచ్చింది. అంటే ప్రాజెక్టును ఏమాత్రం అధ్యయనం చేయలేదని అర్థమువుతున్నది.

20 నెలల క్రితం కాంగ్రెస్‌కు ఓటేసి పాలన బాధ్యత కాంగ్రెస్‌కు అప్పగించారు. నివేదికపై ఏం చేద్దామని అడుగుతున్నారు? సీఐజీ, ఎన్డీఎస్ఏ, విజిలెన్స్ రిపోర్టు పరిగణనలోకి తీసుకోలేదని కమిషనే స్పష్టంగా చెప్పింది. మరి ప్రభుత్వం ఎందుకు కమిషన్‌కు ఇవ్వలేదు? బరాజ్‌ల వైఫల్యాలకు కారణాలను చెప్పకుండా, సాంకేతిక పరీక్షలను నిర్వహించకుండా కమిషన్ నివేదిక ఎలా ఇచ్చింది. కమిషన్‌లో ఉన్న సాంకేతిక నిపుణులు ఎవరు? వారి చరిత్ర ఏమిటి? పొరుగు రాష్ట్రం అధికారులను, పలు ప్రాజెక్టుల వైఫల్యానికి కారణమైన వారిని కమిషన్‌కు అటాచ్ చేశారు. అలాంటి నివేదికను ఎలా నమ్మేది?

లక్షల కోట్ల అవినీతి అని ప్రచారం చేసి తుదకు ప్రకటించింది ఎంత? నివేదికలో సాధికారత ఎలా? పరిశీలించకుండా, కమిషన్ చివరికి ఏం చెప్పింది?

**అంతిమ ఫలితం ఏమిటి?**

ఇప్పుడు మేడిగడ్డ వద్ద లల క్యూసెకుల నీళ్లు ఉన్నా ఎందుకు కొట్టుకుపోలేదు? ఉమ్మడి ఏపీలో తెలంగాణ ప్రాంతానికి అన్ని రంగాల్లో అన్యాయం జరిగింది. తెలంగాణ ప్రాజెక్టులు ఉమ్మడి పాలకులకు ఏటీఎంలుగా మారాయి. జలయజ్ఞాలు ధనయజ్ఞాలు అయ్యాయి. కాంగ్రెస్, టీడీపీలు తెలంగాణ ప్రజాయోజనాల కోసం ప్రాజెక్టులు కట్టలేదు. ఇప్పటికీ ఏపీ దెబ్బతీస్తున్నది. 6 దశాబ్దాల పాటు జలదోపిడీకి గురైన తెలంగాణకు స్వల్పకాలంలో నీరివ్వాలని చూస్తే తొందర ఎలా అవుతుంది? తెలంగాణ నేపథ్యాన్ని ఘోష్ ఏమాత్రం పట్టించుకోలేదు. కేసీఆర్ వాదనలను చెవికెక్కించుకోలేదని, కేవలం కాంగ్రెస్ చెప్పిన అంశాలను పరిగణలోకి తీసుకున్నారని తేటతెల్లమవుతుంది. తమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు మార్చుకోవాలని ఉమాభారతి, సీడబ్ల్యూసీ వెల్లడించింది. లేఖలు రాసింది. కానీ ఆ లేఖల్లోని కొన్ని పేరాలను మాత్రమే అనుకూలంగా తీసుకుని మార్పు తప్పని వెల్లడించింది. పూర్తి పేరాలను పెట్టలేదంటే కమిషన్ కావాలనే కాంగ్రెస్ అనుకూలమైన రిపోర్టును ఇచ్చిందని తేటతెల్లమవుతున్నది. ఇవే కాదు. అనేక అంశాల్లో అధికారులు, కేంద్ర సంస్థ నివేదికలను పూర్తిగా పరిశీలించలేదు. ప్రాణహితచేవేళ్లలో ప్రతిపాదిత, కాళేశ్వరంలో పెరిగిన నీటివినియోగ, నీటి నిల్వ, పంపింగ్, ఆయకట్టు సామర్థ్యాలను పరిగణలోకి తీసుకోకుండానే అవినీతి అని వ్యాఖ్యానించడాన్ని బట్టి కమిషన్ ఏమేరకు ప్రాజెక్టును పరిశీలించిందో తెలిసిపోతుంది.

## మరుపురాని మహనీయులు వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి

- **అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి , మాజీ మంత్రి స్వర్గీయ చెరుకు ముత్యం రెడ్డి వర్ధంతి సందర్భంగా చిత్రపటాలకు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.**
- **రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి, ముత్యం రెడ్డి దుబ్బాక అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన మహా నాయకులు.**
- **దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్. జిల్లా కార్యదర్శి ఏలూరు కమలాకర్.**

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ సెప్టెంబర్ 2 ప్రతినిధి** అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ శ్రీ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి, మాజీ మంత్రి స్వర్గీయ చెరుకు ముత్యంరెడ్డి 6వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలవేసిన నివాళులు అర్పించిన అక్బర్ పేట భూంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వ్యవహరించినటువంటి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఈ రాష్ట్రానికి ఎనలేని సేవ చేశారని తెలిపారు. ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేసిన ఘనత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు. ఆనాడు రాజశేఖర్ రెడ్డి ఆలోచన విధానమే ప్రాణహిత చేవెళ్ల అని దానిని కేసీఆర్ పేరు ఊరు మార్చి కాలేశ్వరం ప్రాజెక్టుగా నిర్మాణం చేసి కెసిఆర్ ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని తెలిపారు. దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత, మాజీ మంత్రివర్యులు స్వర్గీయ చెరుకు ముత్యం రెడ్డి దుబ్బాక నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధి పరిచిన ఘనత ముత్యం రెడ్డి దక్కుతుందని తెలిపారు. రైతుల కోసం కూడ వెల్లి వాగు పైన చెక్ డ్యాము నిర్మాణం, సబ్ స్టేషన్లు, మార్కెట్ గోదాములు నిర్మించిన ఘనత ముత్యం రెడ్డి దక్కుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని రహదారుల నిర్మాణం, మోడల్ స్కూల్స్, మోడల్ బస్ స్టేషన్లు, దుబ్బాకబస్ డిపో ఏర్పాటు చేసి దుబ్బాక ను అన్ని రంగాలలో ముందు ఉంచిన మహా నాయకుడు ముత్యం రెడ్డి ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు యాదవ్, మాజీ సర్పంచులు పోతారం అనసూయ ప్రతాప్, పూజారి నారాయణ, పెరిక మధు మాజీ ఎంపిటిసి పాతూరి శ్రీనివాస్ గౌడ్, ఫిషర్మెన్ మండల అధ్యక్షులు అన్నబోయిన చంద్రశేఖర్, జిల్లా రైతు విభాగం నాయకులు నరసింహారెడ్డి, దుబ్బాక సోషల్ మీడియా కో కో ఆర్డినేటర్ గాజుల రమేష్, ఆత్మ కమిటీ డైరెక్టర్లు షేర్ పల్లి స్వామి, ఎర్రోళ్ల సప్న బాలరాజు, కూడావెల్లి డైరెక్టర్ పుద్దోజి ప్రభాకర్ చారి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మెర శ్రీధర్, బాల్తే వెంకటేశం,దయాకర్ రెడ్డి, కడవెరుగు రమేష్, కడవెరుగు జగన్, బిక్షపతి గౌడ్, కడవెరుగు బాలకిషన్, జీడిపల్లి రమేష్, మధుగని వెంకటి, మాస్టి స్వామి, పోతారం రాజు, మిద్దె ఎల్లా గౌడ్, దుబ్బరాజు, రెడ్డి బాల నర్సు, రాజమల్లు, జంగి బిక్షపతి, తిప్పన బోయిన స్వామి, తిప్పన బోయిన పున్నవ్వ పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల రాస్తారోకో





- **కెసిఆర్, హరీష్ రావు లపై సిబిఐ విచారణ కు నిరసనగా రాస్తారోకో**
- **సిద్దిపేట్ - హన్మకొండ వెళ్లే ప్రధాన రహదారిపై భారీగా నిలిచిపోయిన వాహనాల- సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన బిఆర్ఎస్ నాయకులు**

**నంగునూరు, సెప్టెంబర్ 2 ( సిద్దిపేట పవర్ )** కాలేశ్వరం ప్రాజెక్టు విచారణలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్,సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావులపై సిబిఐ విచారణకు కాంగ్రెస్ ప్రభుత్వం సిఫార్సు చేయడాన్ని నిరసిస్తూ నంగునూరు మండల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు మంగళవారం ఆందోళనకు దిగారు.మండలంలోని పాలమాకుల వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి తమ నిరసన తెలిపారు.ఈ నిరసనలోభాగంగా సిద్దిపేట-హన్మకొండ ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ కార్యకర్తలు రాస్తా రోకో నిర్వహించారు. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు జాప శ్రీకాంత్ రెడ్డి, ఎడ్ల సోమిరెడ్డి, రాగుల సారయ్య,అనగోని లింగం గౌడ్, కోల రమేష్ గౌడ్, మహిపాల్ రెడ్డి లు మాట్లాడుతూ, ప్రతిపక్షాలను అణచివేయడానికే కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు.కేసీఆర్, హరీష్ రావులపై తప్పుడు కేసులు బనాయించడం ప్రజాస్వామ్య విలువలకే ప్రమాదమని పేర్కొన్నారు. ఈ కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు దువ్వల మల్లయ్య, వేముల వెంకటరెడ్డి, కిష్టారెడ్డి, కూతురు రాజిరెడ్డి , షరీఫ్, ఐలయ్య, వేణు చక్రవర్తి మాజీ సర్పంచ్లు,ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు,బిఆర్ఎస్ యువజన నాయకులు,విద్యార్థి విభాగం నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## శ్రీ రేణుక మాత అమ్మవారిని దర్శించుకున్న దుబ్బాక మండల ఏపీఎం రామకృష్ణ

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ సెప్టెంబర్ 2 ప్రతినిధి**

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పెద్ద గుండవెల్లి గ్రామంలో ఉన్న శ్రీ రేణుక మాత అమ్మవారిని దర్శించుకున్న దుబ్బాక ఏపిఎం రామకృష్ణ.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఇందిరా మహిళా శక్తి ప్రోగ్రాంలో భాగంగా సంచార చేపల విక్రయ కేంద్రం ద్వారా వాహనాన్ని డిఆర్డిఏ ద్వారా పెద్ద గుండవెల్లి గ్రామానికి చెందిన గౌటీ స్వప్న రవికి పంపిణీ చేయడం జరుగుతుందని వారు తెలిపారు. అదేవిధంగా గత కొన్ని సంవత్సరాలుగా అమ్మవారిని దర్శించుకోవాలని అనుకున్నాను కానీ ఈరోజు అమ్మవారిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని, కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారుగా శ్రీ రేణుక మాత అమ్మవారు దర్శనమిస్తున్నారని వారు సంతోషం వ్యక్తం చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వచ్చినటువంటి ఏపీఎం ఉన్నత అధికారులను అమ్మవారి చిత్రపటాన్ని ఇచ్చి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ రేణుక మాత ఆలయ కమిటీ చైర్మన్ ఏల్పుల మహేష్, క్యాషియర్ కొండ్ర యాదగిరి, శ్రీ రేణుకా మాత మాజీ ఆలయ కమిటీ చైర్మన్ తాళ్ల మల్లారెడ్డి, సీసీలు అక్బర్, డి.నర్సింలు, గ్రామపంచాయతీ కార్యదర్శి మురళి, వివో ఏలు సుజాత, అరుణ, గ్రామ సమైక్య అధ్యక్షురాలు చిన్ని సాధన, శ్రీలేఖ, గుడి పూజారి ముత్తోల్ల సత్యం, గ్రామస్తుడు దండు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నిన్న తీసుకున్నారు.. ఈరోజు బయటేశారు

**చేర్యాల, సెప్టెంబర్ 2 (సిద్దిపేట పవర్)**

చేర్యాల లో యూరియా కోసం తీసుకున్న ఆధార్ కార్డు, పాస్ బుక్ ప్రతులు ఈరోజు రైతు వేదిక బయట కనిపించడం తో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు...ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా మేము యూరియా కోసం అవస్థలు పడుతుంటే నిన్న అధికారులు మా ఆధార్ కార్డులు, పాస్ బుక్ లు తీసుకున్నారు..ఈరోజు యూరియా ఇస్తారేమో అని వేచి చూడగా మా దగ్గర తీసుకున్న ప్రతులు బయట కనిపించాయి..అసలు మా బాధ పట్టించుకునే నాధుడే లేడు అని రైతులు బాధపడుతున్నారు, ఇప్పటికీ అయిన అధికారులు మాకు యూరియా అందించాలని రైతులు విన్నవించుకున్నారు..



## మచ్చలేని నాయకుడికి ఘన నివాళులర్పించిన దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ సెప్టెంబర్ 2 ప్రతినిధి** తోగుట మండలంలోని తుకాపూర్ గ్రామంలో గల స్మృతి వనంలోని , మెట్టు బండారుపల్లి లోని గల *దివంగత నేత స్వర్గీయులు చెరుకు ముత్యం రెడ్డి కాంస్య విగ్రహానికి ముత్యం రెడ్డి సతీమణి విజయమ్మ కుమారుడు దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పూల మాల వేసి ఘన నివాళులర్పించారు ... తదనంతరం తను మాట్లాడుతూ మా నాన్న ఉమ్మడి రాష్ట్ర మంత్రి వర్యులుగా, దొమ్మట నియోజకవర్గ ఎమ్మెల్యే గా 3 సార్లు దుబ్బాక నియోజకవర్గ ఎమ్మెల్యే గా 1 సారీ ఎన్నో సేవలు అందించారు. నేడు కూడవెల్లి వాగు నిండు కుండల ఉంది అంటే ముందు చూపుతో చెక్కుడ్యాంలు నిర్మించడమే అని రైతాంగానికి నేడు ఎంతో మేలు జరుగుతుంది అన్నారు. అలాగే ఎన్నో కళాశాలలు,సబ్ స్టేషన్ లు,రోడ్లు, అంగన్వాడీ భవనాలు,మహిళా సంఘాలు, పాఠశాలలు,ఎన్నో అభివృద్ధి పనులు చేసిన ఘనత చెరుకు ముత్యం రెడ్డి గారిది అన్ని నేను మా నాన్న ఆశయాల బాటలోనే నడుస్తూ దుబ్బాకను మరింత అభివృధి చేస్తానని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, NSUI నాయకులు, సోషల్ మీడియా నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు..

## రైతులకు యూరియా గోస వెంటనేతీర్చండి..!

**బీఆర్ఎస్ నాయకుడు రాజేందర్ రెడ్డి**

**దుబ్బాకసిద్దిపేట పవర్ సెప్టెంబర్ 02: ప్రతినిధి**



ఒకవైపు అకాల వర్షాలు, మరోవైపు యూరియా కొరత మూలంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, 15 వ వార్డు అధ్యక్షులు గుడికందుల రాజేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యూరియా కొరత తీర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. " ఎద్దేడిసిన ఎవసం... రైతు ఏడ్చిన రాజ్యం " ఏనాడు ముందుకు పోలేదని ఆయన అన్నారు. రైతుల నోట్లో మంట పుట్టాలని కుట్ర పందుతుందని తెలిపారు. రైతులు వ్యవసాయం విడిచి, భార్య పిల్లలను విడిచి రాత్రింబవళ్లు క్యూలైన్లో ఉన్న ఒక్క యూరియా బస్తా కూడా దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం దుబ్బాక, సిద్దిపేట, గజ్వేల్ నియోజకవర్గాలకే యూరియా సరఫరా చేయడంలో నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. వర్షంలో కూడా రైతులు యూరియా కోసం బారులు తీరుతున్నారంటే ఎంత సమస్య ఉందో అర్థం చేసుకోవాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి రైతులకు అవసరమైన మేర యూరియాను అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రైతులకు సరిపడా యూరియా అందించకపోతే ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆందోళన చేపడదామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## కవిత మీరు కాంగ్రెస్ బిజెపి నాయకులతో జతకలి సి టిఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేద్దామని చూస్తున్నారు




**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :** కల్వకుంట్ల కవిత మీరు కాంగ్రెస్ బిజెపి నాయకులతో జతకలి సి టిఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేయడానికి నిర్ణయించుకున్నట్టున్నారు. మీ మాటలు చూస్తే ఇలాగే అనిపిస్తున్నాయి మీరు మన సొంత పార్టీ నాయకులు జగదీశ్ రెడ్డి మరియు పాడి కౌశిక్ రెడ్డి కేటీఆర్ మీద ఇప్పుడు సంతోష్‌రావు హరీష్ అన్న మీద మాట్లాడటం చాలా చాలా బాధాకరం కాలేశ్వరం విషయంలో రేవంత్ రెడ్డి అనుసరిస్తున్న విధానం అందరికీ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అర్థమవుతుంది. అతడు మన మీద కక్ష గడ్డి ఇలా చేస్తున్నాడని కానీ మీరేం చేస్తున్నారు. ఇంతకంటే ఎక్కువ ప్రెస్ మీట్ లు పెట్టి పార్టీ ఉంటే ఎంత పోతే ఎంత అని అంటారా అంటే పార్టీ అంటే మీకు విలువ లేదా కార్యకర్తల గురించి పట్టించుకోరా మీరు పదవులు అనుభవించి వేల కోట్లు సంపాదించుకున్నారు లిక్కర్స్కాంలో ఇది కింది మీరు మీ వల్ల మన పార్టీకి ఎంతో డ్యామేజ్ అయింది. దానితోనే మన టిఆర్ఎస్ పార్టీకి ఒక్క ఎంపీ సీటు కూడా రాలేదు ఇప్పుడు మల్ల మీరే ప్రెస్ మీట్ లో పెట్టి పార్టీ పరువు బజారు పాలు చేస్తున్నారు మీకు ఎంతవరకు న్యాయం అధికారం లేకున్నా గాని ఇవ్వాళ కాకపోతే రేపు మళ్లీ మన ప్రభుత్వం వస్తాదని కెసిఆర్ గారి మాటలు హరీష్ అన్న మాటలు నమ్మి అలాంటిది ఉద్యమ కాలం కార్యకర్తలు పార్టీలో ఉంటూ బిజెపి కాంగ్రెస్ నాయకులకు వ్యతిరేకంగా కౌంటర్లు ఇస్తూ రోజు రాత్రి పగలు అనకుండా మేము వారితో కొట్లాడుతుంటే మీరు మీ మట్టుకు ప్రెస్ మీట్ లు పెట్టి పార్టీ లీడర్లను కార్యకర్తలను పట్టించుకోకుండా పార్టీ ఉంటే ఎంత పోతే ఎంత అనే మాటలు మాట్లాడితే మాలాంటి వారు రోడ్లపై తిరగడం ఎంత కష్టమో ఒక్కసారి ఆలోచించండి మీకు ఏదైనా ఇబ్బంది ఉంటే పెద్దాయనతోటి మాట్లాడుకొని సర్దుబాటు చేసుకోండి చేసుకోండి పార్టీ ఉంది కాబట్టి మీరు ఎంపీగా ఎమ్మెల్సీగా గెలిచారు పార్టీ తోటి మీకు ఈ స్థాయి వచ్చిందన్న విషయం మర్చిపోకండి ఇప్పటికే ఈటల రాజేందర్ ని అనవసరంగా మన పార్టీ నుంచి బయటికి పంపించి తప్పు చేశారు. మరి ఇప్పుడు మీరు జగదీశ్ రెడ్డి కేటీఆర్ హరీష్ అన్న లాంటి పార్టీ దిగ్గజలను పెద్ద నాయకులను టార్గెట్ చేసి పార్టీని సర్వ నాశనం చేస్తున్నారు. మీకు ఇష్టం లేకపోతే పార్టీ నుండి వెళ్లిపొండి కానీ పార్టీకి నష్టం చేస్తే కార్యకర్తలు చూస్తూ ఊరుకోరు మరి హరీష్ అన్నకు మీరు టార్గెట్ చేస్తే పరిమాణాలు వేరే విధంగా ఉంటాయి. జరగబోయే ప్రతి విషయానికి మీరే బాధ్యులు ఇప్పటికైనా మారండి అనవసరంగా ఎదుటి పార్టీ వాళ్ళ ముందు మన పార్టీ నాయకుల పరువు తీయకండి చాలా బాధ హృదయంతో ఒక నిజమైన తెలంగాణ ఉద్యమకారునిగా మొదటి రోజు కేసీఆర్ జలదృశ్యంలో కొండ లక్ష్మణ్ బాపూజీ గెస్ట్ హౌస్ లో పార్టీ అనౌన్స్ చేసిన రోజు పాల్గొన్న వ్యక్తిగా చెప్తున్నాను. ఈ పార్టీ ఎన్నో త్యాగాల పునాదులపై నిర్మించబడింది దయచేసి పార్టీని కాపాడండి జై తెలంగాణ జై కేసీఆర్ జై హరీష్ అన్న సయ్యద్ ఇక్బాల్ జగదేవపూర్ మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఇక్బాల్ 2001 నుండి ఈ క్షణం వరకు గులాబీ జెండా మోస్తున్న నిజమైన ఉద్యమకారున్ని ఇందులో ఏమన్నా తప్పులుంటే క్షమించగలరు.

## అవినీతి పరులకు పాలాభిషేకం చేయడం సిగ్గు చేటు

**దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి..**

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ సెప్టెంబర్ 2 ప్రతినిధి** తొగుట మండలంలో స్థానిక గెస్ట్ హౌస్ లో మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వంలో భారీగా కాంట్రాక్టులతో ఎల్లంపల్లి రిజర్వాయర్ నుండి ప్రాణహిత చేవెల్లలకు పనులు నిర్వహించింది కొత్తప్రభాకర్ రెడ్డి కంపెనీలు కాదా అని ప్రశ్నించారు.ఎల్లంపల్లి రిజర్వాయర్ నుండి సొరంగం ద్వారా పనులతో పాటు కాలువల నిర్మాణానికి కొత్త ప్రభాకర్ రెడ్డి కాంట్రాక్టర్ గా ఉన్నది గుర్తు చేసుకోవాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రారంభించిన టన్నెల ద్వారానే నేడు మల్లన్న సాగర్ రిజర్వాయర్లకి నీరు విడుదలవుతుందని అన్నారు. తోటపల్లి రిజర్వాయర్ ను కావేరి సీడ్స్ భూముల కోసం నిర్వీర్యం చేసింది మాజీ మంత్రి హరీష్‌రావే అని ఘాటుగా విమర్శించారు. తడకపల్లి రిజర్వాయర్ గా ఉన్న రిజర్వాయర్ను కమిషన్లకు ఆశపడి మల్లన్న సాగర్ రిజర్వాయర్ గా ఏర్పాటు చేయడం నిజం కాదా అని ప్రశ్నించారు.బీఆర్ఎస్ నాయకులు రైతులను యూరియా విషయంలో తప్పుదోవ పట్టిస్తూ రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని హెచ్చరించారు. యూరియాను అందించేది కేంద్ర ప్రభుత్వమని తెలుసుకొని మాట్లాడాలన్నారు. ఆయన దుబ్బాక నియోజకవర్గం అంటే ముత్యం రెడ్డి గుర్తుకు వస్తారని శ్రీనివాసరెడ్డి తెలిపారు.



## 7 వ రోజు దుబ్బాక లో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహణ కత్తి కార్తిక గౌడ్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ సెప్టెంబర్ 2** కత్తి కార్తిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ సిద్ధి వినాయక స్వామివారి నవరాత్రి ఉత్సవాలు 7 వ రోజు భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమార్చన నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ నందు నిర్వహించిన కార్యక్రమాల్లో కత్తి కార్తిక గౌడ్ . స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆమె స్వయంగా అన్నప్రసాదాల పంపిణీ చేసి, భక్తులందరికి శుభాకాంక్షలు తెలిపారు.



# బీఆర్ఎస్ నుండి ఎమ్మెల్సీ కవిత సస్పెండ్ మంచి నిర్ణయం

**బీఆర్ఎస్ రాష్ట్ర యూత్ నేత ఆలేటి సంతోష్ రెడ్డి**



**సిద్ధిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :**ఎమ్మెల్సీ కవితను బిఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయడంమంచి పరిణామం అని బిఆర్ఎస్ రాష్ట్ర యూత్ నేత ఆలేటి సంతోష్ రెడ్డి అన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ ఎనలేని పోరాటం చేశారని గుర్తు చేశారు.అదేవిధంగా మాజీ మంత్రి హరీష్ రావు ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని చెప్పారు. ఎమ్మెల్సీ కవిత సొంత బిఆర్ఎస్ లో ఉంటూ బిఆర్ఎస్ ఉద్యమ నేతలు మాజీ మంత్రి హరీష్ రావు పై ఆరోపణలు చేయడం దారుణం అన్నారు. లిక్కర్స్ స్కామ్ లో జైలు శిక్ష అనుభవించిన కవిత నేడు మాజీ మంత్రి హరీష్ రావు పై ఎంపీ సంతోష్ రావులపై చేసిన వాఖ్యాలను తీవ్రంగా ఖండించారు. కవితను సస్పెండ్ చేయడంతో బిఆర్ ఎస్ కు పట్టిన శని వదిలిందని పేర్కొన్నారు. కెసిఆర్ పార్టీ క్రమశిక్షణలో భాగంగా మంచి నిర్ణయం తీసుకున్నట్లు అయన పేర్కొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కెసిఆర్ హరీష్ రావు అక్రమాలు బట్టబయలు

- సొంత కుటుంబ సభ్యులే బయట పెట్టడం హర్షనీయం
- కోర్టులను అడ్డం పెట్టుకొని బయట పడాలని చూడడం సిగ్గుచేటు
- గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్

**సిద్ధిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :**కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అక్రమాలు బయటపడడంతో కెసిఆర్, హరీష్ రావు అడ్డదారులు తొక్కే ప్రయత్నం చేస్తున్నట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ విమర్శించారు. మంగళవారం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడారు. కోర్టులను అడ్డం పెట్టుకొని తాత్కాలికంగా ఉపశమనం పొందుతారు తప్ప, భవిష్యత్తులో జైలుకు వెళ్లక తప్పదని విమర్శించారు. ముఖ్యంగా ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిందనే వాస్తవం బట్టబయలు కాగా, అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానంతో సిబిఐకి అప్పగించి సీఎం రేవంత్ రెడ్డి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అక్రమాలు జరిగాయని, సిబిఐకి అప్పగించాలని బిజెపి నేతలు డిమాండ్ చేసినట్లు గుర్తు చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని సిబిఐ దర్యాప్తుకు కేంద్రంలోని ప్రధాని మోడీ సర్కార్ అడ్డు పడకుండా పారదర్శకంగా దర్యాప్తు చేపట్టి వారిని తగిన శిక్ష పడేలా చూడాలని తెలిపారు. పిసి ఘోష్ కమిషన్ నివేదికను రాష్ట్ర ప్రజలు విశ్వసిస్తుండగా, తప్పుదారి పట్టించేందుకే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు ధర్నాలు చేపట్టినట్లు ఎద్దేవా చేశారు. రాష్ట్ర ఖజానాను దివాలా తీయించి అప్పనంగా కొట్టేసిన రూ వేల కోట్లు తిరిగి కెసిఆర్ కుటుంబం నుండి కక్కించాలని వివరించారు. పట్టణ అధ్యక్షులు రాజు పట్టణ సెక్రెటరీ రాములు గౌడ్ మండల కాంగ్రెస్ బాధ్యులు సుఖేందర్ రెడ్డి ఎఎంసి డైరెక్టర్ కర్ణాకర్ రెడ్డి, వాహీద్, నర్సగౌడ్, యాదగిరి కొండపోచమ్మ దేవాలయం డైరెక్టర్ గుండు లక్ష్మణ్, డిసిసిబి మాజీ డైరెక్టర్ కుంట్ల లక్ష్మారెడ్డి మాజీద్ కమిటీ అధ్యక్షులు మాతీన్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అజార్, జిల్లా ప్రధాన కార్యదర్శి దప్పు గణేష్ ముఖ్య కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాడిపల్లి శ్రీనివాస్ నక్క రేగొండ గౌడ్, శివారెడ్డి , రమేష్ గౌడ్ ,జహీర్, అమరెంధర్, ఉడెం సారిగా శ్రీనివాస్ రెడ్డి, జహంగీర్, ఆంజనేయులు, మల్లారెడ్డి, ప్రేమ్ కుమార్ కొండల్ రెడ్డి, కప్ప భాస్కర్, ఎండి షరీఫ్, పెరిక నాగరాజు, వెంకట్ గౌడ్, వేణుగోపాల్, హుస్సేన్, సుఖం సురేష్, అరుణ్ కుమార్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



# అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న

- జై భవాని యూత్ వద్ద ప్రత్యేక పూజలు చేసిన ఎస్ఐ కీర్తి రాజ్
- అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన భక్తులకు కృతజ్ఞతలు

**దుబ్బాకసిద్ధిపేట్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 2 ప్రతినిధి** వినాయక నవరాత్రి ఉత్సవంలో భాగంగా జై భవాని యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుని వద్ద మంగళవారం రోజున మహిళలచే సామూహిక కుమార్చన , భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా దుబ్బాక ఎస్సై కీర్తి రాజులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై కీర్తి రాజు మాట్లాడుతూ... అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన జై భవాని యూత్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అన్నదాన కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఆ గణనాథుని ఆశీస్సులతో దుబ్బాక ప్రాంత ప్రజలు సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థించమన్నారు. శాంతియుత వాతావరణం లో వినాయక నిమజ్జనం జరుపుకోవాలని సూచించారు. అనంతరం జై భవాని యూత్ సభ్యులు మాట్లాడుతూ... ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎస్సై కీర్తిరాజ్ , మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్ట్ కాల్వ లింగం ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో జై భవాని యూత్ సభ్యులు పాల్గొన్నారు.









# తెలంగాణ లో రేవంత్ రెడ్డి ని నమ్మే పరిస్థితి లేదు

**సిద్దిపేటలో బిఆర్ఎస్ నాయకులు ధర్నా**

**సిద్దిపేట పవర్:**కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు పై సిబిఐ ఎంక్వైరీ ని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర పిలుపుమేరకు సిద్దిపేట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రైతులకు నీళ్లు ఇచ్చినందుకు సిబిఐ ఎంక్వయిరీ వేస్తున్నారని బి.ఆర్.ఎస్ నాయకులు ప్రశ్నించారు. పిసి గోష్ కమిషన్ కాళేశ్వరం పై ఏమి తేల్చలేదని, కాంగ్రెస్, బిజెపి పార్టీలు కలిసి డ్రామాలాడుతున్నాయని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు అమలు కానీ హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చాక హామీలు తుంగలో తొక్కారని, రేవంత్ రెడ్డి ని ప్రజలు నమ్మే పరిస్థితి లేదు.ఆరు గ్యారంటీల ఇవ్వకుండా కాళేశ్వరం పై తప్పుడు ప్రచారం చేస్తూ తప్పుడు కప్పి పుచ్చుకుంటున్న రేవంత్ రెడ్డని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పారూక్ హుస్సేన్, సిద్దిపేట మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్స్, పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్ రెడ్డి, గుండు బుపేష్, పాలసాయిరాం, మచ్చ వేణుగోపాల్ రెడ్డి,కౌన్సిలర్లు తిరుమల్ రెడ్డి,సద్ది నాగరాజు,ప్రవీణ్, మల్లికార్జున్, వినోద్ గౌడ్,రియాజ్,రాజు,అరవింద్ రెడ్డి,నాయకులు ముత్యాలకనకయ్య,ఐలయ్య,దరిపల్లి శ్రీను,రెడ్డి ప్రభాకర్ రెడ్డి,మెరుగు మహేష్,రజినీకాంత్ రెడ్డి ,రెబల్ రమేష్, సతీష్, పెర్కమధు,నవీన్,నరేష్,తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు..



# గణేశ్ సెలబ్రేషన్స్ నేపద్యంలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 02 ( సిద్దిపేట పవర్) :**

గణేష్ నవరాత్రి ఉత్సవాలు, రాబోవు నిమజ్జన వేడుకల సందర్భంగా మహంకాళి డివిజన్ పరిధిలోని మహంకాళి, మార్కెట్ , రాంగోపాల్పేట పోలీస్ స్టేషన్ల పరిధిలో బందోబస్తుకు వచ్చిన అదనపు పోలీస్ సిబ్బందితో పోలీస్ అధికారులు, సిబ్బంది మంగళవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. క్లాక్ టవర్, 31 బస్ స్టాప్, పాలికా బజార్, సుభాష్ రోడ్, జనరల్ బజార్,నల్లగుట్ట ఏరియాలలో ఫ్లాగ్ మార్చ్ కొనసాగింది, ఫ్లాగ్ మార్చ్ లో మహంకాళి ఏసిపి సైదయ్య ,మహంకాళి,మార్కెట్,రాంగోపాల్ పేట ఇన్స్పెక్టర్లు పరశురామ్,రామచందర్,నర్సింగ్ రావు, డీఐ లు రంగారెడ్డి,బషీర్,రాజశేఖర్ లు, ఆయా సెక్టార్ ఎస్ఐలు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఈనెల 19న ఎఫ్టీపీసీ గ్రేటర్ ఎక్సలెన్సీ అవార్డ్స్ ప్రధానం

**పోస్టర్ ఆవిష్కరించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్**

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 02 ( సిద్దిపేట పవర్):** ఫిల్మ్, టెలివిజన్ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులను గుర్తించి సత్కరించడానికి ఎఫ్ టీ పి సి ఇండియా (ఫిల్మ్ టెలివిషన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా) ప్రతి సంవత్సరం ప్రదానం చేస్తున్న గ్రేటర్ ఎక్సలెన్సీ అవార్డ్స్ 2025 ప్రధానోత్సవ వేడుకలు ఈ నెల 19న బేగంపేట కంట్రీ క్లబ్‌లో వైభవంగా జరగనున్నాయి. ఈ అవార్డుల వేడుకకు సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం హైడ్రా ఆఫీస్ లో హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇలాంటి అవార్డులు సమాజానికి విశేష కృషి చేసిన వ్యక్తులను ప్రోత్సహించడమే కాకుండా, తదుపరి తరాలకు స్ఫూర్తినిచ్చే వేదికగా నిలుస్తాయని అన్నారు. ఎఫ్ టీ పీసీ ఇండియా చేస్తున్న ఈ ప్రయత్నం అభినందనీయం అని పేర్కొన్నారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎఫ్ టీ పీసీ ఇండియా తెలంగాణ మీడియా చైర్మన్ కిరణ్ బెజాడి, మీడియా డైరెక్టర్ మున్నూరు చందు, బృంద సభ్యులు స్మిత, దీపిక, ఉమా మహేశ్వరి పాల్గొన్నారు. అవార్డుల ప్రదానోత్సవానికి సినీ, టెలివిజన్, మీడియా రంగ ప్రముఖులు, సామాజిక రంగంలో విశిష్టమైన సేవలందిస్తున్న పలువురు పాల్గొననున్నారని నిర్వాహకులు తెలిపారు. ఎఫ్ టీ పి సి ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ అవార్డులు, హెల్త్, ఎడ్యుకేషన్, ఎన్విరాన్‌మెంట్, సోషియల్ సర్వీస్, బిజినెస్, మీడియా, ఫిల్మ్ & టెలివిజన్ వంటి విభాగాల్లో ప్రతిభ కనబరుస్తున్న వ్యక్తులకు ప్రదానం చేయనున్నారని వివరించారు.




# కవిత సస్పెన్షన్ బాధాకరం..కానీ కేసీఆర్ మాటే శిరోధార్యం

**చేర్యాల మండల ప్రధాన కార్యదర్శి కోతి దాసు**

**చేర్యాల, సెప్టెంబర్ 2 (సిద్దిపేట పవర్)** BRS పార్టీ విధి విధానాలు ఎవరూ పాటించకపోయినా వారిపై చర్యలు తప్పవని ఈరోజు కవిత విషయంలో అది రుజువు అయింది మండల ప్రధాన కార్యదర్శి కోతి దాసు తెలిపారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ తనసొంత కూతురినే పార్టీ నుండి సస్పెండ్ చేశాడంటే పార్టీ మీద ఆయనకున్న నిబద్ధత మనకు కనిపిస్తుంది అని, రక్త సంబంధం కంటే, ప్రజల అనుబంధమే ఆయనకు ముఖ్యమని కోతి దాసు తెలిపారు.. కేసీఆర్ అడుగుజాడలలో ఇక ముందు కూడా ఇలాగే నడుస్తామని, పార్టీ విధి విధానాలు అందరం పాటిస్తామని తెలిపారు..




# ఆపద సమయంలో మానవత్వం చాటుకున్న యువ నాయకుడు

**చేర్యాల, సెప్టెంబర్ 2 (సిద్దిపేట పవర్)** చేర్యాల పట్టణంలోనీ ఆర్టిఏ ఆఫీస్ ముందు బచ్చన్నపేట మండలం దబ్బగుంటపల్లి గ్రామానికి చెందిన మేడబోయిన శ్రీకాంత్ కు ప్రమాదవశాత్తు బైక్ పై నుండి తీవ్ర గాయాలు కావడంతో అటుగా వెళ్తున్న జనగామ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి అందె నాని బాబు వెంటనే స్పందించి గాయపడిన వ్యక్తికి ప్రథమ చికిత్స చేసి 108 సమాచారం ఇచ్చి దగ్గరుండి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేపించి వారి కుటుంబానికి సమాచారం అందించారు. గాయపడిన వ్యక్తి కుటుంబ సభ్యులు వచ్చేవరకు ఆసుపత్రి లోనే ఉండటంతో ఆపద సమయంలో మానవత్వం చాటిన అందె నాని బాబు కు మేడబోయిన శ్రీకాంత్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



# సిద్దిపేటలో.. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు






**సిద్దిపేట పవర్ సెప్టెంబర్02**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉప ముఖ్యమంత్రి, సినీ నటుడు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు..మురాకర్ సాయి ఆధ్వర్యంలో పట్టణంలోని అభయాంజనేయ దేవాస్థానం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు..అనంతరం 20మంది యువకులు మిత్ర బ్లెడ్ బ్యాంక్ లో రక్త దాన శిబిరం నిర్వహించి ,అభయ జ్యోతి లయన్స్ లో మానసిక వికలాంగుల అన్నదాన కార్యక్రమం చేపట్టారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.. ఆయన జీవితంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకున్నారు..ఈ కార్యక్రమంలో శివకుమార్, కనక రాజు, మల్లేశం,కృష్ణ,దినేష్,రఘు, సుమన్, హరీష్, శివ,జనసేన అబిమానులు తదితరులు పాల్గొన్నారు..



# రైళ్లపై రాళ్ల దాడులు – 33 మంది అరెస్టు

**రెండు నెలల్లో 54 రాళ్ళ దాడి కేసులు నమోదు**

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 02 ( సిద్దిపేట పవర్) :** దక్షిణ మధ్య రైల్వే పరిధిలో రైళ్లపై రాళ్లు రువ్విన వారిపై, రైల్వే ట్రాక్‌లపై ప్రమాదకర వస్తువులు ఉంచిన వారిపై రైల్వే రక్షణ దళం (ఆర్‌పిఎఫ్) కఠిన చర్యలు చేపట్టింది. జూలై 1 నుండి ఆగస్టు 31 వరకు మొత్తం 54 రాళ్ల దాడి కేసులు నమోదయ్యాయి. వాటిలో 30 కేసులను ఛేదించి 33 మందిని అరెస్టు చేశారు. ఈ కేసుల్లో ఇంకా 30 మంది పరారీలో ఉన్నారు. అంతేకాకుండా, ట్రాక్‌లపై వస్తువులు ఉంచిన 8 కేసులు నమోదు కాగా, 6 కేసులను ఛేదించి 7 మందిని అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులు ప్రస్తుతం సంబంధిత కోర్టులలో విచారణలో ఉన్నాయి. ప్రయాణికుల భద్రత, రైల్వే ఆస్తుల రక్షణ రైల్వేలకు అత్యంత ప్రాధాన్యం కలిగిన అంశమని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ అన్నారు. ఇలాంటి సంఘటనలను అరికట్టేందుకు ప్రజలు సహకరించాలని, ఎవరు రైల్వే ఆస్తులను ధ్వంసం చేసే చర్యలకు పాల్పడినా 139 నంబర్‌కు సమాచారం అందించాలన్నారు. ఇలాంటి చర్యలు ప్రయాణికుల ప్రాణాలకు ముప్పుగా మారడంతో పాటు దేశ సంపదకు నష్టం కలిగిస్తాయని, పిల్లలకు కూడా ఈ ప్రమాదాల గురించి తల్లిదండ్రులు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు.



# మనస్థాపంతో యువకుడు ఆత్మహత్య

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :** మనస్థాపం తో యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన... జగదేవపూర్ మండలం లింగారెడ్డి పల్లిలో చోటుచేసుకుంది.మండల పరిధిలోని లింగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన చిక్కుడు శ్రీనివాస్ వయసు 36 సంవత్సరాలు ఇతనికి ఇద్దరు భార్యలు. పెద్ద భార్య పద్మ హైదరాబాదులో ఉంటుంది. మృతుడికి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఉన్నాయి. ఇతనికి అప్పుడప్పుడు పెద్ద స్థాయిలో ఫిట్స్ వచ్చేది. కావున కుటుంబ జీవనం కష్టమై ఆరోగ్య, ఆర్థిక సమస్యలతో నిన్న సాయంత్రం 6 గంటలకు లింగారెడ్డి పల్లి లోని తన స్వగృహంలో లుంగీతో దూలానికి ఉరి వేసుకొని చనిపోయినాడు. తన భార్య పద్మ యొక్క ఫిర్యాదు మేరకు జగదేవపూర్ పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గజ్వేల్ ఆసుపత్రికి తరలించారు.





**శ్రీనివాస్ అంత్యక్రియలకు వెళ్లి యువకుడు చెరువులో గల్లంతు**

మృతుని యొక్క అంత్యక్రియలకు హాజరై లింగారెడ్డి పల్లి గ్రామంలోని చెరువు వద్దకు స్నానానికి వెళ్ళగా అదే గ్రామానికి చెందిన చిక్కుడు రాజు వయసు 26 సంవత్సరాలు అనే వ్యక్తి చెరువులో మునిగి గల్లంతు అయినాడు.

# విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన అధికారిపై చర్యలు తీసుకోండి...

- ఫిర్యాదు చేసిన పట్టించుకోని చిన్నకోడూరు పోలీసులు
- అధికారిపై చర్యలు తీసుకోండి
- సిటిజెన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్ గుండ్ల శివచంద్రం

**సిద్దిపేట పవర్: సిద్దిపేట :** విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న చిన్నకోడూరు ఎస్సై పై చర్యలు తీసుకోవాలని సిటిజెన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్ గుండ్ల శివ చంద్రం, బాధితుడు తిరుపతి రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ. చిన్నకోడూరు మండలం మాచపూర్ గ్రామానికి చెందిన బొబ్బల తిరుపతి రెడ్డి ఏలేటి రాజిరెడ్డి కి మధ్య భూ వివాదం సిద్దిపేట కోర్టు లో నడుస్తుంది. ఈ క్రమంలో బొబ్బల తిరుపతి రెడ్డికి కి అనుకూలంగా కోర్టు తీర్పు ఇచ్చిందని. అయిన రాజిరెడ్డి స్థలాన్ని ఆక్రమించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాడన్నాడని తెలిపారు. ఈ విషయం పై చిన్నకోడుర్ పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. కోర్టు జడ్జిమెంట్ చూపెట్టిన లెక్కచేయడం లేదని అన్నారు. ఫిర్యాదు చేసినట్టు కనీసం రసీదు ఇవ్వమన్నా... ఎంక్వయిరీ చేశాక ఇస్తామని ఇస్తామున్నట్టు మాట్లాడుతూనానరని ఆరోపించారు. కోర్టు ఆర్డర్ లెక్కచేయకుండా.. సివిల్ కేసులో తలదూర్చుతు చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న చిన్నకోడూరుఎస్సై పై జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ చర్యలు తీసుసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయం పై డీజీపీ కికూడా ఫిర్యాదు చేయానున్నట్టు తెలిపారు. సమావేశం లో సీఆర్సీ సభ్యులు తుమ్మ రాజు,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# వైఎస్ సేవలు చిరస్మరణీయం..

**సిద్దిపేట జిల్లా ఆర్టిఏ సభ్యుడు డాక్టర్ సూర్య వర్మ దరిపల్లి చంద్రం జిల్లా కాంగ్రెస్ నాయకులు.**

**సిద్దిపేట పవర్:** సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి గారి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి సిద్దిపేట జిల్లా RTA సభ్యుడు డాక్టర్ సూర్య వర్మ pcc సభ్యుడు దరిపల్లి చంద్రం మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కృషి చేశారని అన్నారు.. విద్య,వైద్య,రంగాలలో వైయస్ఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారన్నారు. ఈకార్యక్రమంలో Nsui రాష్ట్ర సమన్వయకర్త దాసరి రాజు ,డీసీసీ ఉపాధ్యక్షుడు మందా పాండు ,డీసీసీ అధికార ప్రతినిధి బుచ్చిరెడ్డి ,బుస్సాపూర్ తాజా మాజీ సర్పంచ్ సదాశివరెడ్డి మరియూ ఇత్తర జిల్లా నేతలు పాలగొన్నారు.




# రైతులకు నీళ్లు ఇచ్చినందుకు సిబిఐ విచారణ నా..

- రేవంత్ రెడ్డి ని ప్రజలు నమ్మే పరిస్థితి లేదు..
- ఆరు గ్యారంటీల ఇవ్వకుండా.. కాళేశ్వరం పై తప్పడు ప్రచారం చేస్తూ తప్పడు కప్పి పుచ్చుకుంటున్న రేవంత్..
- రంగనాయక సాగర్ పై 100మీటర్ల బ్యానర్ ప్రదర్శన చేసిన బి ఆర్ ఎస్ నేతలు..

**సిద్దిపేట పవర్ సిద్దిపేట ఆగస్టు సెప్టెంబర్ 02:** మరో ఉద్యమం సిద్దిపేట నుండి ప్రారంభం చేస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం పతనం సిద్దిపేట నుండే జరుగుతుందని బి ఆర్ ఎస్ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వం పై మండి పడ్డారు. కెసిఆర్, హరీష్ రావు లపై సిబిఐ విచారణ కు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు.. సిద్దిపేట జిల్లా కేంద్రం లో పాత బస్టాండ్ వద్ద సిద్దిపేట పట్టణం, సిద్దిపేట రూరల్, అర్బన్ మండలపార్టీ ఆధ్వర్యం లో, చిన్నకోడూరు మండల పార్టీ ఆధ్వర్యంలో చిన్న కోడూరు మండల కేంద్రం లో, నంగునూర్ మండల పార్టీ ఆధ్వర్యంలో పాలమాకుల వద్ద జాతీయ రహదారి పై, నారాయణ రావు పేట మండల పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రం లో ని తెలంగాణ తల్లి చౌరస్తా లో ధర్నా, రాస్తా రోకులు నిర్వహించారు.. చిన్న కోడూరు, నంగునూర్ మండలం పాల మాకుల వద్ద సిఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేశారు.. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం పతనం... పురిటి గడ్డ నుండేనని తెలిపారు.. తెలంగాణ ప్రధాతలు.. సాగు నీటి సాధకులపైనే సిబిఐ విచారణ నా అని మండి పడ్డారు... కాళేశ్వరం లో నీల్లు ఉన్నది నిజం కదా.. రంగనాయక సాగర్ లో కాళేశ్వరం జలాలు కదా. రైతులకు నీళ్లు ఇచ్చింది నిజం కాద అని.. ఎందుకు కెసిఆర్ హరీష్ రావు ల పై సిబిఐ విచారణ.. తెలంగాణ తెచ్చినందుక, రైతులకు నీళ్లు ఇచ్చినందుకా సిబిఐ విచారణ నా అని ఆవేదన వ్యక్తం చేశారు.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు అమలు కానీ హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చాక హామీలు తుంగలో తొక్కారని, రేవంత్ రెడ్డి ని ప్రజలు నమ్మే పరిస్థితి లేదు.ఆరు గ్యారంటీల ఇవ్వకుండా కాళేశ్వరం పై తప్పుడు ప్రచారం చేస్తూ తప్పుడు కప్పి పుచ్చుకుంటున్న రేవంత్ రెడ్డ ఆని అన్నారు.




**రంగనాయక సాగర్ పై 100మీటర్ల బ్యానర్ ప్రదర్శన చేసిన బి ఆర్ ఎస్ నేతలు..**

రంగనాయక సాగర్ కి వచ్చి చూడు.. నిన్ను మీ కాంగ్రెసొల్లను ముంచితే తెలుస్తుంది..కాళేశ్వరం నీల్లా కదా అని వారు విమర్శించారు... ' ఇది కదా కాళేశ్వరం...ఇదే కదా కాళేశ్వరం ' అనే 100మీటర్ల బ్యానర్ ని రంగనాయక సాగర్ పై ప్రదర్శించారు.. అటు చూడు ఇటు చూడు కాళేశ్వరం జలాలు చూడు రేవంత్ రెడ్డి అంటూ నినాదాలు ఇచ్చారు.. రిజర్వాయర్ పై పైకి ఎత్తి, నీటి వద్ద బ్యానర్ ను ప్రదర్శన చేసారు.. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్సీ ఫారూక్ హుస్సేన్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి రాధాకృష్ణ శర్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, మాజీ సూడా చైర్మన్ రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు భూపేష్, మోహన్ లాల్, ఎల్లారెడ్డి, మొహన్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభాకర్ వర్మ, మాజీ ఎంపీపీ లు కురా మాణిక్య రెడ్డి, చందర్ రావు, జాప శ్రీకాంత్ రెడ్డి, బాల మల్లు, పట్టణ అధ్యక్షులు కొండం సంపత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు మచ్చ వేణుగోపాల్ రెడ్డి, పాల సాయి రాం, సారయ్య, సోమిరెడ్డి, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, కొండం రవీందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కాముని శ్రీనివాస్, లింగం గౌడ్, కొనయ్య గారి ఎల్లయ్య, యాదయ్య, యాదగిరి, ప్యాక్స్ చైర్మన్లు కోల రమేష్, కనకరాజు, సదానందం, చింతల శ్రీనివాస్, సీనియర్ నాయకులు వేముల వెంకట్ రెడ్డి, దువ్వాల మల్లయ్య, కమల్ షరీఫ్, భూం రెడ్డి, మెడికాయల వెంకటేశం, శ్రీహరి యాదవ్, మట్టే బాల్ రెడ్డి, బాల కృష్ణ రెడ్డి, ఇట్ట బోయిన శ్రీనివాస్, జంగిటి శ్రీనివాస్ పుసల కిషన్, చంద్రకాంత్, మాజీ వైస్ ఎంపీపీ లు అల్లం ఎల్లం, కిసర పాపయ్య, సంతోష్ వేణు, వేణు చక్రవర్తి, ఉమేష్, ఆంజనేయులు, హంసకేతన్ రెడ్డి, యువజన, విద్యార్థి విభాగం అధ్యక్షులు, నాయకులు, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు..





# ప్రజల గుండెల్లో చిరకాలం చెరిగిపోని సంతకం డాక్టర్ వైయస్

**YSR వర్ధంతి సందర్భంగా సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో నివాళులు అర్పించిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పూజల గోపికృష్ణ పార్టీ కార్యకర్తలు,నాయకులు.**

**సిద్దిపేట పవర్:**

నేడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ ఆదేశాల మేరకు సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు బాంధవుడు మహానేత పేదల పెన్నిధి విద్యా, వైద్య, ఆరోగ్య రంగంలో అతని పేరు మరువలేనిది, డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పూజల గోపికృష్ణ మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, రాష్ట్ర మైనార్టీ కాంగ్రెస్ నాయకులు కలిముద్దీన్ అహ్మద్ 43వ వార్డు కౌన్సిలర్ పయ్యావుల ఎల్లం యాదవ్, దాస్ అంజయ్య, DCC ప్రధాన కార్యదర్శి మార్క సతీష్,మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు మార్క పద్మ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్త మహిపాల్ రెడ్డి, ఎర్ర మహేందర్ , యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు అబ్దుల్ వహాబ్,చంద్ పాషా, మెరుగు రాజు ,NSUI పట్టణ అధ్యక్షుడు సాయి ప్రతాప్, NSUI నియోజకవర్గ అధ్యక్షులు బడికోల్ రాకేష్ యాదవ్ , సంతోషి, అజ్మత్ అలీ, అనిల్ నేత, భవాని, సలేమ్డు బాలయ్య, సందీప్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు...



# మిమిక్రీ, మ్యాజిక్ కళాకారుడు వై.రమేష్‌కి గౌరవ డాక్టరేట్

**సిద్దిపేట పవర్,సిద్దిపేట:** సిద్దిపేట కు చెందిన ప్రముఖ మిమిక్రీ, వెంట్రిలాక్విజం, మ్యాజిక్ కళాకారుడు వై. రమేష్ కు ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ ఇటీవల గౌరవ డాక్టరేట్ తో సత్కరించింది. ఈ కార్యక్రమం సురవరం ప్రతాపరెడ్డి పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ హైదరాబాద్ లో జరిగింది. ఈ స్ఫూర్తి అకాడమీ ఫౌండర్ & చైర్మన్ లయన్ డా. ఆకుల రమేష్, ఏషియన్ వేదిక్ యూనివర్సిటీ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఫిరోజ్ థామస్, ఫిలిం యాక్టర్ డా. ఘర్షణ శ్రీనివాస్, ఫిలిం ప్రొడ్యూసర్, యాంకర్ భారత్ సేవ, ఇండియా మూవీ డైరెక్టర్ డా. మల్లం రమేష్, డా. గూడూరి చెన్నా రెడ్డి, సుదర్శన్ గౌడ్, అశోక్ తదితర ప్రముఖుల సమక్షంలో గౌరవ డాక్టరేట్ ను వై.రమేష్‌కు అందజేశారు.. వై.రమేష్ గత 2 దశాబ్దాలుగా తన కళా ప్రదర్శనల ద్వారా యువతలో ఆత్మవిశ్వాసం పెంపొందిస్తూ విశేష సేవలు అందిస్తున్నారు. సిద్దిపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో అంబాసిడర్‌గా వ్యవహరించి, తడి చెత్త-పొడి చెత్త వేరు చేయడం, పోలియో చుక్కలు, ఆశ కార్యక్రమం, పౌష్టికాహారం, జనమరణాలు నమోదు, ఎయిడ్స్ అవగాహన, ఆడపిల్లల చదువు పైన కార్యక్రమాలు వంటి సామాజిక అంశాలపై ప్రజల్లో చైతన్యం కలిగించారు.. అదేవిధంగా తెలంగాణ ఉద్యమంలోనూ తన మిమిక్రీ, మ్యాజిక్ ప్రదర్శనల ద్వారా ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో కలిగించి, విద్యార్థులు-యువతలో ఉత్సాహాన్ని నింపారు.. యువతకు దేశభక్తి, క్రమశిక్షణ, సేవా భావంపై పలు ప్రదర్శనలు ఇచ్చారు.. పోలీస్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో మూఢనమ్మకాలు అవగాహన కార్యక్రమాల్లో కూడా తన మిమిక్రీ-మ్యాజిక్ ద్వారా చైతన్యం కలిగించారు. అలాగే మూఢనమ్మకాల నిర్మూలన కోసం తన మ్యాజిక్ ప్రదర్శనలను వినియోగించి, ప్రజల్లో విజ్ఞాన దృష్టి, శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించేందుకు పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ గౌరవం తనకే కాకుండా కళారంగానికి, తెలంగాణ ఉద్యమం, యువత అభివృద్ధి, పోలీస్ అవగాహన కార్యక్రమాలు, మూఢనమ్మకాల నిర్మూలనలో చేసిన కృషికి లభించిన గుర్తింపని, తన పైన మరింతగా సామాజిక భాధ్యత పెరిగిందని వై.రమేష్ పేర్కొన్నారు. ఇన్నాళ్ళ ప్రయాణంలో సహకరించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రద్ధానందం సార్ గారికి, ఓంకార్, సత్యం , గారికి, మిత్రులు నాగరాజు, వేణుగోపాల్ ఉమాపతి స్నేహితులకు,కుటుంబ సభ్యులకు ప్రతి ఒక్కరికీ రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.




# కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్
- బీజేపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా

**సిద్దిపేటపవర్:** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలను, 66 సబ్ గ్యారెంటీలను అమలు చేయాలని సిద్దిపేట జిల్లా బిజెపి అధ్యక్షులు శంకర్ తెలిపారు.రాష్ట్ర బీజేపీ పార్టీ పిలుపు మేరకు సిద్దిపేట ఆర్డీవో కార్యాలయం ఎదుట బీజేపీ నాయకులు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు రూ 2,500 ఇవ్వాలని, కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం ఇవ్వాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు.స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. రైతులకు సకాలంలో యూరియా అందించాలని బిజెపి నాయకులు కోరారు.స్థానిక సంస్థల ఎన్నికలు తక్షణం నిర్వహించాలని వెంటనే ఎన్నికల ముందు ప్రజలకు యిచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురేందర్ రెడ్డి, గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, జశ్వంత్ రెడ్డి, గుండ్ల జనార్ధన్, విభిషన్,వంగ రామచంద్ర రెడ్డి,సంతోష్ ,కనకయ్య, మల్లేశం, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఉమా రెడ్డి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## సమ్మక్క సారలమ్మ వన దేవతలను కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ .బక్కి వెంకటయ్య

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ సెప్టెంబర్ 2 ప్రతినిధి** మేడారం ములుగు జిల్లా ఈరోజు ములుగు జిల్లా పర్యటనలో భాగంగా చైర్మన్ వెంకటయ్య కుటుంబ సమేతంగా సమ్మక్క సారలమ్మ వన దేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానికి విచ్చేసిన చైర్మన్ వెంకటయ్య వాయిద్యాలతో ఆలయ ఆచారం ప్రకారం ఆలయంలోకి స్వాగతం పలికారు.దర్శనం అనంతరం చైర్మన్ వెంకటయ్య మరియు కమిషన్ సభ్యులను వనదేవతల తీర్థప్రసాదాలను అందజేసి శాలువాతో సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం చైర్మన్ వెంకటయ్య మాట్లాడుతూ కాకతీయుల కాలంలో, మేడారం గిరిజన రాజు సమ్మక్క కుమార్తె సారలమ్మకు అన్యాయం జరిగినప్పుడు, ఆమె తన కుమార్తె సారలమ్మ, అల్లుడు గోవింద రాజు, మనవడు జంపన్నతో కలిసి పోరాడింది. అన్యాయాన్ని ఎదిరించి, తమ ప్రజలను కాపాడుకోవడానికి,వీరులు వీరమరణం పొందారు అని అన్నారు. వారి త్యాగం, ధైర్యం ప్రజలకు స్ఫూర్తినిచ్చారు అని అన్నారు.ఈ సందర్భంలో చైర్మన్ వెంకటయ్య తో పాటు కమిషన్ సభ్యురాలు కుస్రం నీలాదేవి,రాంబాబు స్పష్టం,జిల్లా శంకర్,కొంకటి లక్ష్మీనారాయణ, డిబిఎఫ్ శంకర్,స్థానిక మండల తాసిల్దార్ ఇతర ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు

